RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం...
తెలుగు దిన పత్రిక



4లో.

**నేడు సీతరామ ట్రయల్ రన్**

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 214 ఆదివారం 11 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో భక్తులు దర్శనానికి వస్తే నిలువునా దోచేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.



# దర్శనానికి వస్తే దోచేస్తున్నారు

- కానుకల పేరుతో వసూల్ చేస్తున్నారు
- లక్షల మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారు
- సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు
- కాంట్రాక్టర్లు, అధికారుల పనితీరుపై వ్యక్తమౌతున్న

3లో.



# హైదరాబాద్ లో జొయిటిస్ కేంద్రం..

అమెరికా రేవంత్ పర్యటనలో మరో కంపెనీ ఒప్పందం

లైఫ్ సైన్సెస్ హబ్ గా ఇక తెలంగాణ

కొత్త సెంటర్ ఏర్పాటుతో వందలాది మందికి ఉద్యోగాలు

ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ

# సమాజాన్ని మేల్కొల్పడమే పాపమా..?

- సంవత్సరాల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులు
- ఇప్పటికీ తప్పని ఆకలి చావులు
- కూతురికి ఉరివేసి తాను ఆత్మహత్య
- ఏ తండ్రికి ఇలాంటి దుస్థితి రాకూడదు
- ప్రభుత్వ ప్రజలకు మధ్య వారధి రిపోర్టర్
- వరంగల్ జిల్లాలో చోటు చేసుకున్న దారుణం
- ఆత్మహత్యకు పాల్పడిన యువ జర్నలిస్ట్
- కూతురితో సహా ఆత్మహత్య
- జిల్లాలో దిగ్భ్రాంతికి లోనైనా జర్నలిస్టులు
- ఆర్థిక సమస్యలతో మృతి చెందడం దారుణం
- జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు పట్టించుకుంటే
- ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేది కాదు
- మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

3లో.







## ఒడిశా, ఏపీ, తెలంగాణ.. అనుసంధానం

కొత్త లైన్ పూర్తయితే భద్రాచలం మీదుగా రైలు

ప్రత్యామ్నాయ సరుకు రవాణా కారిడార్

అంచనా వ్యయం రూ.4,109 కోట్లు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి..

2లో.

# కేరళకు అండగా ఉంటా

వయనాడ్ క్షతగాత్రులకు మోడీ పరామర్శ

ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం

సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష





2లో.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు



2లో.

# తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

## పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్,ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కూ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

# 'మేఘా'కు దోచిపెడుతున్న సిఎం రేవంత్

## సుంకిశాల కూలి పదిరోజులైనా పట్టింపేది..

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు



హైదరాబాద్,ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త):కాంట్రాక్టుల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి రాష్ట్ర సంపద దోచి పెడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాసిరకం పనులు చేస్తుందంటూ మేఘా కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కూలిపోయి 10 రోజులు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి రాలేదా అంటూ ఆయన మండిపడ్డారు. సుంకిశాల పనులు మేఘా కంపెనీయే చేసిందని, అలాంటిది కొడంగల్‌లో చేయబోతే పనులను సైతం ముఖ్యమంత్రి అదే కంపెనీకి ఇవ్వబోతున్నట్లు తెలిసిందని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మేఘా కృష్ణారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి సీబీఐకి ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో క్రిమినల్ కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికే సీఎం దోచిపెడుతున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో గొర్రెలను తినేటోడు పోయి.. బర్రెలను తినేటోడు వొచ్చాడని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోచుకున్న అవినీతి సొమ్ములో రేవంత్ రెడ్డి వాటా అడుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని చెప్పుకొచ్చారు. వీరిద్దరికి మధ్యవర్తిగా కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి సెటిల్మెంట్ చేస్తున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

# ఒడిశా, ఏపీ, తెలంగాణ.. అనుసంధానం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి..



న్యూఢిల్లీ/ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన మల్కన్‌గిరి-పాండురంగాపురం రైల్వే లైన్‌తో ఒడిశా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు అనుసంధానం కానున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. భద్రాచలం మీదుగా రైళ్లు నడవడమే కాకుండా, ప్రత్యామ్నాయ సరుకు రవాణా కారిడార్‌గా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొత్తం 173.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రైల్వే లైన్‌కు రూ.4,109 కోట్ల మేర ఖర్చయ్యే అవకాశం ఉందని వివరించారు. భద్రాచలం మీదుగా రైల్వే లైన్ కలను ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెబుతున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.తొలుత ప్రతిపాదించిన మల్కన్‌గిరి-భద్రాచలం రైల్వే లైన్ పొడవు 147.5 కిలోమీటర్లు కాగా, దాన్ని మరో 26.1 కిలోమీటర్లు పెంచి పాండురంగాపురం వరకు పొడిగించామని తెలిపారు. తద్వారా ఈ లైన్‌ను మెయిన్ రైల్ లైన్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. జునాగఢ్(ఒడిశా) - మల్కన్‌గిరి మధ్య చేపట్టిన రైల్వే లైన్ ఇప్పటికే నిర్మాణంలో ఉన్నదని, ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించిన మల్కన్‌గిరి-పాండురరంగాపురం రైల్వే లైన్ పూర్తయితే ప్రత్యామ్నాయ సరుకు రవాణా కారిడార్‌కు బాటలు పడతాయని తెలిపారు.ఈ ప్రాజెక్టుతో తెలంగాణ, ఛత్తీసగఢ్, ఒడిశా రాష్ట్రాల మధ్య ప్రజల రాకపోకలు పెరుగుతాయని, వ్యవసాయం, వాణిజ్యం, విద్య, పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ వంటి అనేక రంగాల్లో వృద్ధి సాధించడానికి దోపదపడుతుందని చెప్పారు. ఒడిశా, ఛత్తీసగఢ్ రాష్ట్రాల్లోని అల్యూమినియం, స్టీల్ ఫ్యాక్టరీల ఉత్పత్తులను ఏపీలోని పోర్టులకు తరలించడానికి మార్గం సుగమమవుతుందని తెలిపారు. ఏపీలోని కృష్ణపట్నం, మచిలీపట్నం పోర్టులతోపాటు నూతనంగా నిర్మిస్తున్న రామాయపట్నం పోర్టు నుంచీ సరకు రవాణాను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు. ఒడిశా నుంచి హైదరాబాద్, విజయవాడకు నేరుగా కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నేషనల్ వాటర్ వే-5తో భవిష్యత్తులో ఈ రైల్వే ప్రాజెక్టును అనుసంధానించి మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్‌ను అభివృద్ధి చేసే అవకాశం ఉందని వెల్లడించారు.కొత్త రైల్వే ప్రాజెక్టుతో తెలుగు రాష్ట్రాలకు ఎంతో మేలు జరుగుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఢిల్లీలోని రైల్ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసన్‌సోల్ (బెంగాల్)- వరంగల్(తెలంగాణ)ను కలిపేలా సరికొత్త కారిడార్ ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే జునాగఢ్ - మల్కన్‌గిరి, మల్కన్‌గిరి - పాండురంగాపురం రైల్వే లైన్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులకు కలిపి (మొత్తం 290కిలోమీటర్లు) రూ.7,383 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లోని విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని చెప్పారు.ఏపీలోని తూర్పు గోదావరి, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెంతోపాటు ఒడిశాలోని పలు జిల్లాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే లైన్ దోహదం చేస్తుందని, ఉత్తర, తూర్పు భారతదేశానికి అదనపు రైలు కారిడార్‌గా ఉపయోగపడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. నూతన రైల్వే లైన్ మంజూరు నేపథ్యంలో రైల్‌నిలయంలో సీనియర్ అధికారులతో కలిసి అరుణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ విస్తరణకు ఈ లైన్ తోడ్పడుతుందన్నారు. ఒడిశాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల గుండా సాగే రైల్వే లైన్‌తో బస్తర్ ప్రాంతం నుంచి తెలంగాణ చేరుకోవడానికి 124 కి.మీ దూరం తగ్గుతుందని వివరించారు.

# హైదరాబాద్ లో జోయిటిస్ కేంద్రం..

హైదరాబాద్,ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడు తుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# కేరళకు అండగా ఉంటాం



తిరువనంతపురం,ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# ఇద్దరు సిఎంలదీ ఇచ్చిపుచ్చుకునే ధోరణి




హైదరాబాద్ ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిని త్వరలోనే ని యమిస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు చెప్పారు. ఈసారి యువ నేతకు అవకాశం ఇచ్చి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. శనివా రం హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌కు విచ్చేసిన చంద్రబాబునాయుడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆయన రా కతో ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌కి భారీగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. దీంతో ఆ ప్రాం గణమంతా పసుపుమయంగా మారింది. అంతకుముందు చంద్రబాబునాయుడు జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ట్రస్ట్ భవన్‌కు టీటీడీపీ నేతలతో కలిసి ర్యాలీగా బయలుదేరి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన త ర్వాత రెండోసారి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు చంద్రబా బు విచ్చేశారు. టిటిడిని ముఖ్య నేతలు, పొలిట్ బ్యూరో సభ్యులు, జనరల్ సెక్రటరీలు, అధికార ప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలు తదితరులతో చంద్రబాబు భేటీ అయ్యారు.

ఈ సందర్భం గా పలు కీలకాంశాలను చర్చించారు. అనంతరం చంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారని అన్నారు. మరో మూడు వారాల్లో సభ్యత్వ నమోదు కూడా ఉంటుందని వెల్లడించారు. కొన్ని ప్రత్యేక కారణాల వల్ల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేకపోయామని వివరణ ఇచ్చారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తానని అన్నారు. కొన్ని కారణాల వల్ల తెలంగాణలో పార్టీ బలహీనపడిందని చెబుతూ రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఇద్దరు ముఖ్యమంత్రులం ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ముందుకెళతామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంపై దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ నేతలు ముందుకెళ్లాలని సూచించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బలోపేతం అంశంపైనా చర్చించినట్లు తెలిపారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వచ్చే 15-20 రోజుల్లో సభ్యత్వాల నమోదు ప్రారంభించే అవకాశాలు ఉన్నట్టు సూచనప్రాయంగా చంద్రబాబు తెలిపారు. సభ్యత్వాల నమోదు పూర్తయ్యాకే కమిటీలు ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. తెలంగాణలో టిడిపిని అగ్రస్థానానికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణలో ఒకప్పుడు బలమైన పార్టీగా టిడిపి ఉందని, కొన్ని పరిస్థితుల్లో బలహీనబడిందని చెబుతూ తిరిగి పార్టీకి పునర్వైభవం తీసుకువస్తామని వివరించారు. తెలుగు వారి కోసం తెలంగాణలో పుట్టిన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలోకి వచ్చి పని చేస్తామని చాలా మంది ముందుకు వస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి పది శాతం ఓటు బ్యాంక్ అలాగే ఉందని చంద్రబాబునాయుడు పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఎక్కువ మంది సూచించినట్లు తెలిసింది. తొలుత తెలంగాణ టీడీపీకి అధ్యక్షుడిని ఎన్నుకోని ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేయడంపై నేతలతో చంద్రబాబు నాయుడు చర్చించారని చెబుతున్నారు. అలాగే టీటీడీపీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయం కూడా సేకరించారు. అయితే ఈసారి అధ్యక్ష బాధ్యతలు యువనేతకు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పేరు ప్రచారంలోకి వచ్చింది. అయితే ఇది నిజం కాదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో చాలా కాలంగా సేవలందిస్తున్న వారిలో ఎవరో ఒక సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని చెబుతున్నారు. టిటిడిపి అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో సీనియర్ నేతలు అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నరసింహులు, నందమూరి సుహాసిని, సామా భూపాల్ రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన ఉన్నట్లు తెలుస్తోంది.








# దర్శనానికి వస్తే దోచేస్తున్నారు

**వరంగల్, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో భక్తులు దర్శనానికి వస్తే నిలువునా దోచేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. శుక్రవారం, ఆదివారము వారంలో ఈ 2 రోజులు ప్రాముఖ్యమైనవిగా చెప్పవచ్చు. 5 రోజుల్లో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండదు. ఆ రెండు రోజుల్లో మాత్రం భక్తుల సంఖ్య అధికంగా కనిపిస్తుంది. కోట్ల రూపాయల టెండర్ వేసి, కాంట్రాక్టర్లు భక్తుల వద్ద నుంచి అక్రమంగాను లేదా సక్రమంగాను వసూలు చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో భక్తుల సంఖ్య గతంలో కంటే తగ్గిందని చెప్పవచ్చు. గతంలో అన్నారం షరీఫ్ దర్గా వద్దకు కులమతాలకు అతీతంగా దర్శనం, కందూరు కోసం లక్షలాది భక్తులు వచ్చేవారు. వచ్చిన భక్తులకు ఉండడానికి చోటు కరువయ్యేది. అలా భక్తుల సంఖ్య అధికంగా ఉన్న పరిస్థితి కాస్త అక్రమ వాసుల కారణంగా కొద్దికొద్దిగా తగ్గుతూ వస్తోంది. ఎక్కడైనా దేవాలయాలకు వెళ్లి మనశ్శాంతి కోసం దైవదర్శనానికి వెళితే ఆ భక్తుల వద్ద సాధ్యమైనంత కానుకలను వారి ఇష్టానుసారంగా హుండీలో వేసి దర్శించుకుని వెళతారు. అన్నారం షరీఫ్ దర్గా వద్ద మాత్రం కానుకలు అనేవి ఇష్టానికి వేయడానికి లేదు. భక్తుల వద్ద ఎంత ఆర్థికంగా ఉంటే అంత హుండీలో కానుకల రూపంలో వేసి వెళితేనే దర్శనానికి అవకాశం ఉంటుంది. లేదంటే ముక్కు పిండి వసూలు చేసినట్లుగా దర్గాలోని నిర్వాహకులు భక్తుల వద్ద వ్యవహరిస్తూ ఉంటారు. దీంతో దర్శనానికి వెళ్లినవారు నిలువు దోపిడీకి గురై, వెలుపలికి వచ్చిన తర్వాత నిర్వాహకుల తీరుపై గోల పెడుతుంటారు. ఇట్టి విషయమై భక్తులు ఆవేదన చెందుతున్నారని పలుమార్లు జర్నలిస్టు వార్త దినపత్రికలో వార్తా కథనాలు ప్రచురితమైన సంగతి తెలిసింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరు తినట్లుగా వ్యవహరించడం పట్ల భక్తులు అధికారుల పనితీరును విమర్శిస్తున్నారు. దర్శనం కోసం వచ్చి నిర్వాహకుల చేతిలో బలి అవుతున్న భక్తుల ఆవేదన మేరకు వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల భక్తులు అనుమానిస్తున్నారు. అడ్డగోలుగా, అక్రమంగా భక్తుల వద్ద వసూలు చేస్తున్న బలవంతపు కానుకల్లో కాంట్రాక్టర్లతోపాటు సంబంధిత అధికారులకు వాటా దనం ఉన్నందువల్లే పట్టింపు చేయడం లేదన్న అనుమానాలు సైతం వినిపిస్తున్నాయి. సంపాదించుకోవాలంటే సామాన్యులకు సైతం అనేక మార్గాలు ఉన్నప్పుడు, దర్గా వద్ద భక్తితో వస్తున్న భక్తులను ఇదే అదునుగా తీసుకొని దోపిడీ చేస్తూ, ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు చేతులు కలిపి ఇదే మార్గాన్ని సంపాదనగా భావించడం దుర్మార్గమని భక్తులు ఆరోపిస్తున్నారు.

### తిలాపాపం తలాపిడికెడు

అన్నారం షరీఫ్ దర్గా వద్ద పూర్వ వైభవం కోల్పోయి దర్గా వద్దకు వెళ్లడం అంటే భక్తులు మోసమని భావించే విధంగా తయారైంది. భక్తి పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు మొక్కుబడులు చెల్లించుకోవడానికి అన్నారం షరీఫ్ దర్గా వద్దకు చేరుకుంటారు. ఈ క్రమంలో కందురూ చేయడానికి వచ్చిన భక్తులు ఉండటానికి స్థలానికి కిరాయి చెల్లించాలి, అవసరమైన ప్రతిదీ కిరాయికి తీసుకోవాలి, ఇవన్నీ ప్రాథమికంగా చెల్లించిన తర్వాత దర్గా వద్దకు మొక్కుగోడలు చెల్లించడానికి వెళ్లాలి, ఈ క్రమంలో కందూరు చిన్నదా..? పెద్దదా..? ముందుగానే పసిగట్టిన నిర్వాహకులు అడ్డగోలుగా వసూలుకు తెగబడతారు. ఈ నిర్వహణపై వర్క్ బోర్డు ఇన్స్పెక్టర్, వర్క్ బోర్డు సీఈవో అధికారులకు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఈ సందర్భంలోనూ వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. భక్తుల ఆరోపణ మేరకు వార్త కథనాలు ప్రచురితమైనప్పటికీ వారు పట్టింపు చేయడం లేదంటే కచ్చితంగా తెల్లా పపం తల పిడికెడు అన్న చందంగా



భక్తుల వద్ద బలవంతంగా వసూలు చేసిన బలవంతపు కానుకలు కాంట్రాక్టర్లతో పాటు వారు కలిపి పంచుకుంటున్నారనే ఆరోపణలు సైతం బహిర్గతమౌతున్నాయి.

### లక్షల మంది భక్తులు ఇబ్బంది పడుతున్నారు

వరంగల్ జిల్లా పరిధిలో పూర్వం నుంచి తరతరాలుగా కొనసాగుతున్న అన్నారం దర్గా ప్రాముఖ్యమైనదిగా చెప్పబడుతుంది. అలాంటి దర్గా వద్దకు భక్తులు లక్షల్లో హాజరై మొక్కులు చెల్లిస్తూ, కానుకలు సమర్పిస్తూ ఉంటారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం టెండర్ వేసిన కాంట్రాక్టర్లు కొత్త కొత్త రూల్స్ ప్రవేశపెట్టి భక్తుల వద్ద బలవంతపు వసూలు చేయడం సరి అయింది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇలా అడ్డగోలు వసూల్ కారణంగా భక్తులు లక్షలాది మంది ఇబ్బంది పడుతున్నారన్న విషయమై సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సమాజాన్ని మేల్కొల్పడమే పాపమా..?

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో యువ జర్నలిస్ట్ మృత్యువాత పడ్డ దారుణమైన పరిస్థితి చోటుచేసుకుంది. తాను చనిపోవడమే ఊహించలేని సందర్భమైతే తాను గారాబంగా కనిపించిన కూతురుకి ఉరివేసి, తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దారుణమైన పరిస్థితి. సంవత్సరాల తరబడి మీడియాలో పనిచేస్తూ సమాజానికి నూతన చైతన్యం తీసుకురావాలని, తన జీవితాన్ని సార్థకం చేస్తున్న రిపోర్టర్లకు చావే శరణ్యం అన్న పరిస్థితి చోటుచేసుకుంది. ఇలా అనేక సందర్భాల్లో భవిష్యత్తు కలిగిన జర్నలిస్టులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కేవలం జర్నలిస్టుకు సమాజంలో మర్యాద మాత్రమే ఉంటుంది. జీవించడానికి ఒక్క మార్గమైనా లేకుండా పోయిందనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఎంతటి కసాయి తండ్రికైనా తన నుంచి వచ్చిన పిల్లల్ని చంపుకునే పరిస్థితి ముమ్మాటికి రాదు. అలాంటిది తెల్లవారితే చాలు ఎక్కడ సమస్యలు ఉన్నాయంటూ సమాజానికి తెలియజేయాలని ఆత్రుతతో పనిచేసే తొలి వెలుగు జర్నలిస్టు వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేసే యోగి తన సొంత కూతుర్ని ఉరివేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లాను కలచివేస్తుంది. ఈ సంఘటన తెలిసిన ప్రతి ఒక్కరూ ఏ కుటుంబానికి, ఏ తండ్రికి ఇలాంటి దుస్థితి రాకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితిపై సమాజమంతా స్పందించినప్పటికీ, ఆ కుటుంబంలో వారు లేని ఆ లోటు తీర్చలేనిది. నిరంతరం ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చస్తూ నిస్వార్థమైన విధులు నిర్వర్తించే ఓ జర్నలిస్టు కుటుంబం బలిదానానికి ఆహుతి అయిపోయింది. ప్రభుత్వాల తరపున సంక్షేమ పథకాలు ఫలానా పరిస్థితిలో ప్రజలకు వర్తించాలని అలుపెరుగని పోరాటం చేస్తూ సమాజాన్ని మేల్కొల్పడమే జర్నలిస్టు కుటుంబాలకు పాపంగానే కాకుండా శాపంగా మారింది. నిస్వార్థమైన సేవలు అందిస్తూ మీడియా ప్రతినిధులుగా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఏ ప్రభుత్వం ఏ సందర్భంలో ఎలాంటి సహాయం చేసిన సందర్భాలు లేకపోయాయి. యోగి తన కూతురితో సహా మృత్యువాత పడ్డ ఘటన అందుకు కారణం నిదర్శనంగా మారింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప, ఇటు జర్నలిస్టుల కుటుంబాలు, అటు ప్రజలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేకపోయాయి. ఒకవేళ ప్రభుత్వాలు పటిష్టమైన పరిపాలనా కొనసాగించినట్లయితే జర్నలిస్టు కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ, గౌరవ వేతనాలను అందిస్తూ, వారిని ఆదుకోవడం, ప్రభుత్వాలు ఏర్పాటు కావడానికి కృషిచేసిన ప్రజల్లో ఇప్పటికీ అనేక కుటుంబాలు ఈ పూట కొంటే సాయంత్రానికి పస్తులుండే కుటుంబాలు అనేకంగా ఉన్నాయి. ఓ కుటుంబ బాధ్యత తెలిసిన వ్యక్తి తన కుటుంబం సమస్యల్లో ఉందంటే కంటి చూపు పెద్దదిగా చేసుకుని కాపాడుకునే దిశగా పయనిస్తాడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతోపాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టు కుటుంబాలు సైతం పస్తులు ఉండే పరిస్థితి ప్రభుత్వం గమనించలేకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించే దిశగా పైనుంచి లేకపోవడం విషాదకరం. ప్రస్తుతం యోగి రెడ్డి ఆత్మహత్యతో అటు ప్రభుత్వానికి ఇటు సమాజానికి మర్చిపోలేని విధంగా ఆయన ఆత్మహత్యతో ఓ సందేశాన్ని ఇచ్చారు. ఆయనలాగే చాలా కుటుంబాలు ఇప్పటివరకు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటూ జీవిస్తున్న వారు అనేకులు ఉన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవడంతోపాటు జర్నలిస్టుల సంక్షేమానికి సైతం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నిరూపించేలా ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన సందర్భం ఏర్పడింది. గతంలో పరిపాలన కొనసాగించిన ప్రభుత్వాలు జర్నలిస్టుల కుటుంబాలను పట్టించుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉండేది కాదని జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడిన యోగి రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులంతా నినాదాలు చేస్తూ యోగి రెడ్డి, ఆద్యరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వరంగల్ జిల్లాలో జర్నలిస్టులంతా నివాళులు అర్పించారు. ఇప్పటికైనా జర్నలిస్టుల కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారి కుటుంబాలను ఆదుకునే దిశగా పయనిస్తూ, పరిపాలన కొనసాగించాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జడ్పీ నిధులతో సైడ్ కాలువ నిర్మాణం ప్రారంభం



చెన్నారావుపేట, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండలం కల్నాయక్ తండాలో శనివారం సైడ్ కాలువ మరమ్మతు పనులు ప్రారంభించారు. జడ్పీ నిధులు 2.50 లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజ్ పనులు మాజీ సర్పంచ్ రజిత వీరన్న నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రవి, యాకుబ్, భద్రు, బాణోత్ బిక్కు, ఆంగోత్ గోవింద్, లావుడ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



రాయపర్తి, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్రి రాజిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి నివాళ్లు అర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు కమిటీ అధ్యక్షులు పారుపల్లి సుధాకర్ రెడ్డి, అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, నాగపూరి అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్క శంకరయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి వారి స్వగృహానికి చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు లక్క కుమారస్వామి, లక్క విజయ్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసుధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు



నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, అక్కల్ చెడ గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఎంపీటీసీ రమబాయి, మైబు సింగ్ రాథోడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, కుండే కుమారస్వామి, జోరు వీరయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, పులిశెరు రాజేందర్, మహేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షులు షేక్ కయాజ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, నాయకులు తోట రాము, ప్రతాప్ రెడ్డి, కంది నారాయణ రెడ్డి, బోనగిరి సారయ్య, ఆకుల అశోక్, చేవ్వ వెంకన్న, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, కోల విజయ్, కోరే కట్టయ్య, మౌనిక్ రెడ్డి, దేవ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం వార్షిక సమీక్ష సమావేశం

**- సమావేశమైన సంఘం సభ్యులు**



రాయపర్తి, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శనివారం రెడ్డి సంఘం కమిటీ ఆధ్వర్యంలో వార్షిక నివేదిక పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వార్షిక నివేదికతో పాటు సంఘం అభివృద్ధి కోసం కార్యాచరణ రూపొందించుకున్నారు. రెడ్డి సంఘం ఆద్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్ కోసం కార్పస్ ఫండ్, విరాళాల సేకరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మ భూపాల్ రెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, ట్రెజరర్ రాజేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు భీమారెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**- చెన్నారావుపేట సీఐ చెంద్రమోహన్**




చెన్నారావుపేట, ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): అజాగ్రత్తతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ చెన్నారావుపేట మండలం సీఐ చెంద్రమోహన్ శనివారం బాధితుడికి అప్పగించారు. చెన్నారావుపేట మండలం గురజాల గ్రామానికి చెందిన కందుల రవీందర్ గత ఏప్రిల్ నెలలో 30వ, తారీకున సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఇట్టి విషయమై బాధితుడు వెంటనే చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆశ్రయించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.( సిఈఐఆర్ పోర్టల్ ) ఆధారంగా దర్యాప్తు చేపట్టి పోలీస్ స్టేషన్లో బాధితుడికి అతని ఫోన్ అప్పగించారు. ఫోన్ వెతికి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ జగదీష్ ను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ గూడ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతం

**వచ్చే శుక్రవారం కోసం భారీగా ఏర్పాట్లు**



తిరుపతిఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీవ్రతం నిర్వహణకు టీటీడీ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 16 న శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరపనుంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. వరలక్ష్మి వ్రతం రోజు తెల్లవారుజామున మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించనున్న అర్చకులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలోని ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరపనున్నారు. ఈమేరకు వ్రతం నిర్వహణ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ టిటిడి అందజేయనుంది.
వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆర్జితసేవలైన అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, కుంకుమార్చన, వేదాశీర్వచనం, బ్రేక్ దర్శనం, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. మహామంగళ దేవత గా లక్ష్మీ అవతారమై వెలసిన అలమేలు మంగమ్మ తిరుచానూరు ఆలయంలో జగత్కల్యాణం కోసం అవతరించిందని భావించే భక్తులు వరలక్ష్మీ వ్రతంలో పాల్గొంటే విశేష ఫలాలు చేకూరుతాయని నమ్మకం.

## క్రీమీలేయర్ సాకుతో

# కోటాలో కోతలకు కుట్ర

లక్నో : న్యూఢిల్లీ ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త):
క్రీమీలేయర్ విషయా న్ని ప్రాతిపదికగా చేసుకుని ఎస్సి/ ఎస్టిలకు రిజర్వేషన్ల కోటాలో కోతలు విధిస్తామంటే కుదరదని కాంగ్రెస్ నేత మల్లిఖార్జు న ఖర్గే స్పష్టం చేశారు. చిత్తశుద్ధి ఉంటే కేం ద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పు ను పార్లమెంట్ ద్వారా చెల్లనేరకుండా చే యాల్సిన నైతిక బాధ్యత ఉందని, అది జరగలేదని ఖర్గే విమర్శించారు. కోటాకు ని యంత్రణలు వంటి ఆలోచన ఏదైనా ఉం టే అది గర్హనీయం అవుతుందని విమర్శించారు. క్రీమీలేయర్‌ను వర్తింపచేయాలనే విధంగా వెలువడ్డ ఇటీవలి సుప్రీంకోర్టు తీ ర్పు చెల్లనేరకుండా ఇటీవలి సెషన్‌లో ప్ర భుత్వం బిల్లు తీసుకురావాలి.అయితే మో డీ ప్రభుత్వం ఈ పని చేయలేదన్నారు. సు ప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన ఎస్సి, ఎస్టి ఉప వర్గీకరణ సంబంధిత క్రీమీలేయర్ ప్రస్తావన నేపథ్యంలో ఖర్గే శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఈ పనిచేయకుండా, కీలక విషయాన్ని దాటేసిందనిమండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పులోని అంశాలను ప్రస్తావిస్తూ ,క్రీమీలేయర్ విషయాన్ని ప్రస్తావించడం ద్వారా ఏ వర్గానికి మేలు చేయదల్చుకున్నారని , ఇది న్యాయమూర్తుల పట్ల తన ధర్మసందేహం అని వ్యాఖ్యానించారు. ఓ వైపు ఇంతకాలం అంటరాని వాళ్లుగా సమాజంలో వెలివేయబడినట్లుగా ఉన్న వారిని కాదంటూ , వేలాది సంవత్సరాలుగా పలు రకాల మన్ననలు పొందిన వారి పక్షాన తీర్పు వెలువడినట్లుగా ఉందని , వారి హక్కులు వీరికి కల్పించే దిశలో అడుగులు వేసినట్లు ఉందని విమర్శించారు. అంటరానితనం ఉన్నంత కాలం, రిజర్వేషన్లు ఉండాల్సిందే. వీటి కోసం తాము పాటుపడుతామని, పోరాడుతామని తెలిపిన ఖర్గే , రిజర్వేషన్ల విషయంలో బిజెపి డ్రామా ఆడుతోందని, మోడీ ప్రభుత్వానికి రిజర్వేషన్లకు చరమవాక్యం పలుకాలనేదే ఆలోచన అని, ఇందుకు సాకులు వెతుక్కుంటూ వచ్చిందని, ఇప్పుడు ఈ సుప్రీంకోర్టు తీర్పు ఈ అధికార పక్షానికి ఆలంబన అయిందని ఖర్గే విమర్శించారు. ప్రభుత్వ వైఖరిని సహించేది లేదని, రిజర్వేషన్ల కోటాను పరిరక్షిస్తామని ప్రకటించారు. తీర్పునకు గుర్తింపు దక్కకుండా , ఇది వీగిపోయేలా జనమంతా చురుగ్గా సంఘటితంగా వ్యవహరించాల్సి ఉందని పిలుపు నిచ్చారు. మరో మారు రిజర్వేషన్ల విషయం ఏ వేదికపైనా ప్రస్తావ-



నకు రాకుండా యధాతథ స్థితి కొనసాగేలా చూడాల్సి ఉందన్నారు.

### ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

దేశంలో రిజర్వేషన్ల కోటాలోని ప్రస్తుత కీలక అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని బిఎస్‌పి అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. ఎస్‌సిల వర్గీకరణ, ఉపవర్గీకరణ , క్రీమీలేయర్ ప్రస్తావనకు తాము వ్యతిరేకం అని ఆమె స్పష్టం చేశారు. ఎస్‌సి/ఎస్‌టి ఉప వర్గీకరణ రాష్ట్రాలు చేయవచ్చునని, ఇందుకు రాష్ట్రాలు విధివిధానాలను రూపొందించుకోవచ్చునని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలోనే మాయావతి ఈ తీర్పులోని అంతర్గత , చెప్పిచెప్పకుండా నిక్షిప్తంగా ఉన్న పలు విషయాలను ప్రస్తావించారు. తీర్పులో విస్తృత ధర్మాసనం ఉప వర్గీకరణల దశలో క్రీమీలేయర్ విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.
మారుతున్న కాలం, తరాలుగా కొందరు రిజర్వేషన్ల కోటా అనుభవిస్తూ , వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకున్నందున సరికొత్తగా క్రీమీలేయర్ పరిధిని నిర్వచించాల్సి ఉందని సూచించింది. ఇది అత్యంత ప్రధానమైన, కోటాను ప్రభావితం చేసే విషయం అయి ఉన్నందున దీనిపై ప్రధాన ప్రతిపక్షం వైఖరి ఏమిటీ? దీనిపై పార్లమెంట్‌లోనూ , బయట కాంగ్రెస్ ఎందుకు మౌనం పాటిస్తోందని బిఎస్‌పి నాయకురాలు నిలదీశారు. పలు కారణాలతో రాజ్యాంగ నిర్ధేశిత రిజర్వేషన్ల అమలు అచేతనం అయింది. దీనిని తిరిగి చేతనం, సమర్థవంతం చేయాల్సి ఉంది. అందుకే అన్ని విషయాలను విశ్లేషించేందుకు స్పెషల్ పార్లమెంట్ సమావేశం ఏర్పాటు కావల్సిందే అని ఆమె సూచించారు. లక్నోలో మాయావతి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది, కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. ఇరుశిబిరాల్లో పలు పార్టీలు మిత్రపక్షాలుగా ఉన్నాయి. మరి అత్యంత కీలకమైన విషయంపై , ప్రత్యేకించి క్రీమీలేయర్ ప్రస్తావనపై అన్ని పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాల్సి ఉందని మాయావతి తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రాలు యధేచ్ఛగా కోటాలను ఖరారు చేస్తే, ఉపవర్గీకరణ అంశం పక్కకు పోయి, రిజర్వేషన్లకు విఘాతం ఏర్పడుతుందని మాయావతి తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కేంద్రంలో, పలు రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు ఉన్నాయి, ఎస్‌పి, ఆప్ వంటి శక్తివంతమైన పార్టీలు కూడా క్రీమీలేయర్ విషయం, కోటా విషయం గురించి ఎందుకు మాట్లాడటం లేదని మాయావతి ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు అంతర్గతంగా కోటా విషయంలో అనుసరిస్తూ వస్తున్న వ్యూహాత్మక వైఖరి పట్ల దేశంలోని బడుగు ఎస్‌సి, ఎస్‌టి ఇతరత్రా దళిత వర్గాలు అప్రమత్తంగా ఉండాలని మాయావతి హెచ్చరించారు. అన్ని పార్టీలకు ఓ దాగుడుమూతల వైఖరి ఉన్నట్లు స్పష్టం అవుతోందని, వీరి నిజస్వరూపాలు వెలుగులోకి రావల్సి ఉందన్నారు.
రాజ్యాంగం , రిజర్వేషన్ల రక్షణ అన్నావ్ కదా రాహుల్‌రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ పేరిట ఈసారి లోక్‌సభ ఎన్నికలలో కొన్ని పార్టీలు తమ సీట్ల సంఖ్య పెంచుకున్నాయని, రిజర్వేషన్లను రక్షిస్తామని, రాజ్యాంగాన్ని దెబ్బతీయబోనివ్వమని ఓ పార్టీ కీలక నేత పదేపదే చేతిలో పుస్తకంతో ముందుకు సాగారని మాయావతి పరోక్షంగా రాహుల్‌ను విమర్శించారు.

# బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర

**రాజ్‌కోట్‌లో ప్రారంభించిన జెపి నడ్డా**

న్యూఢిల్లీ,ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త)::
బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర ప్రారంభం అయ్యింది. గుజరాత్ రాజ్‌కోట్‌లో జెపి నడ్డా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరంగా యాత్రకు శ్రీకారం చుట్టారు.భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పండగగా నిర్వహించాలని జులైలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని జాతీయ పతాకంతో సెల్ఫీ దిగి.. ఆ చిత్రాన్ని హర్‌తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం విదితమే. ఆగస్ట్ 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు దేశంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ తిరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనుంది. అలాగే ఆగస్ట్ 12, 13, 14 తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించనుంది. అదే విధంగా ఈ మూడు రోజులు యుద్ధ స్మారకాలను సందర్శించిన స్వాతంత్ర్య




సమరంలో అమరులైన వారికి నివాళులర్పించనుంది. ఇక ఆగస్ట్ 14వ తేదీ దేశ విభజన జరిగిన నేపథ్యంలో మౌన ప్రదర్శన చేపట్టనుంది. ఆగస్ట్ 13 నుంచి 15వ తేదీ వరకు నివాసాలపై, వ్యాపార కేంద్రాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ప్రజలకు బీజేపీ సూచించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని ఆ పార్టీ సీనియర్ నేత తరుణ్ చుగ్ పిలుపు నిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రతి బూత్‌లో త్రివర్ణ పతాకం ఎగురవేయాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేతలు, మోర్చ బృందాలు, జిల్లా పార్టీ అధ్యక్షులు అంతా పాల్గొనాలన్నారు. ఆగస్ట్ 11 నుంచి ఆగస్ట్ 15వ తేదీ వరకు జరుగుతున్న ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని పార్టీ శ్రేణులకు తరుణ్ చుగ్ ఆదేశించారు. 2022 నుంచి దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ప్రచారా కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుగుతుందని ఈ సందర్భంగా తరుణ్ చుగ్ గుర్తు చేశారు.

# నేడు సీతరామ ట్రయల్ రన్



హైదరాబాద్:ఆగస్టు 10,(జర్నలిస్ట్ వార్త):
గోదావరి నదిపై చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ ప్రా జెక్టుకు చెందిన మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్నాయని రాష్ట్ర నీటి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆగస్ట్ 15న ఆ మూడు పంప్ హౌస్ లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. బాగంగా ఈ ఆదివారం రోజు ట్రయిల్ రన్ మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్‌కు చెందిన మూడు పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ అనుమతుల పై మంత్రి ఉత్తమ్ శనివారం స చివాలయంలో నీటి శాఖ అధికారులతో ప్రత్యే క సమీక్ష సమావేశం నిర్వహించారు. శా ఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాం త్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్ కుమార్, డిప్యూటీ ఈ ఎన్సీ కే.శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవం రోజు ఖమ్మం జిల్లా వైరా లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు గోదావరి జలాల నుంచి 67 టీఎంసీల కేటాయింపుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని ఆయన వెల్లడించా రు. సీతారామ లిఫ్ట్ ఐరిగేషన్ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి సేద్యంలోకి తేవాలన్న రాష్ట్ర ప్ర భుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటి శాఖాధికారులు పనులను వేగవంతం చేయాలని అదేశించా రు. ప్రాజెక్ట్ నిర్మాణపు అనుమతులు చివరి దశకు చేరడంతో పాటు గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు చేరిందని తెలిపారు.



# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్యరాజేష్

దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మీ' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷-టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.



# అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి,బాలకృష్ణ

బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.


## ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

# స్వల్పంగా గాయపడ్డ హీరో




దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాం÷-రగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.

# కెరీర్ చివరి దశలో ఉన్నా : అమీర్ ఖాన్




లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం సాయంత్రం సుప్రీంకోర్టులో ప్రదర్శించారు. ఈ సినిమాను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు ఇతర రిజిస్ట్రీ అధికారులు వీక్షించారు. వారితోపాటు దర్శకురాలు కిరణ్‌రావు, నిర్మాత అమిర్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. 'కరోనా సమయంలో షూటింగ్స్ లేక ఇంట్లో ఉన్నప్పుడు నాకొక ఆలోచన వచ్చింది. అప్పుడు నా వయసు 56 ఏళ్లు. కెరీర్ పరంగా చివరిదశ అనిపించింది. మహా అయితే ఇంకో 15 సంవత్సరాలు పని చేస్తా. 70 ఏళ్ల తర్వాత నా లైఫ్ ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ దేశం, సమాజం, పరిశ్రమ నాకెంతో ఇచ్చింది. దానిని తిరిగి ఇవ్వాలనుకున్నా. ఒక నటుడిగా ఏడాదికొక సినిమా మాత్రమే చేయగలను. కానీ, ఒక నిర్మాతగా గొప్ప కథలను ప్రేక్షకులకు అందించాలనుకున్నా. అలా నూతన దర్శకులు, రచయితలు, నటీనటులకు అవకాశం ఇవ్వాలనిపించింది. అందుకు నేను వేసిన తొలి అడుగు 'లాపతా లేడీస్'. ఇలాంటి టాలెంట్‌ను నేను ప్రోత్సహించాలనుకుంటున్నా. ఏడాదిలో ఐదారు చిత్రాలు నిర్మించాలనుకుంటున్నా. ఆ రకంగా ఇలాంటి అద్భుతమైన సినిమాలను సమాజానికి అందించవచ్చని ఆమిర్‌ఖాన్ అన్నారు.

# 'ది రాజా సాబ్' అంతకు మించే..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదివరకు 'కల్కి 2898 ఎడీ'తో ప్రభాస్ సూపర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' చిత్రం గురించి గత కొద్ది రోజులుగా వివిధ వార్తలు వినిపిస్తుండగా, తాజా అప్డేట్ మాత్రం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. %ూణఎజు=×ూజువీజుచీ% ఇప్పటివరకు ప్రభాస్ ఇలాంటి జానర్ ను టచ్ చేయలేదు. మొదటిసారి ఒక హారర్ పాయింట్ తో రాబోతున్నాడు. ప్రభాస్ ను ఫ్యాన్స్ ఎలాగైతే చూడాలని అనుకుంటున్నారో అలాగే చూస్తారని ఇదివరకే దర్శకుడు క్లారిటీ ఇచ్చాడు. ఒక రొమాంటిక్ హారర్ కామెడీ డ్రామాగా సినిమా కథ ఉంటుందట. పక్కా ఫ్యామిలీ మొత్తం చూసేలా ఉంటుందట. ఇక ఇప్పుడు సినిమా నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రంపై చేసిన తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. "మరుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'ది రాజా సాబ్' సినిమా గురించి అందరూ ఊహించిన దానికంటే చాలా పెద్ద ప్రాజెక్ట్ అవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. "ఇది పూర్తిగా హారర్ ఫాంటసీ నేపథ్యంతో రూపొందుతోంది" అని చెప్పిన ఆయన, "సినిమాలో చాలా భాగం గ్రాఫిక్స్ తోనే కనిపిస్తుందని, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే విధంగా అనేక అంశాలు ఉండబోతున్నాయి" అని వెల్లడించారు. ఈ ప్రకటన ప్రభాస్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. గతంలో 'కేజీఎఫ్' సిరీస్ మరియు 'బాహుబలి'తో ప్రభాస్ చేసిన ప్రయోగాల తరహాలోనే, ఈ సినిమా కూడా ప్రత్యేకమైన విజువల్ ట్రీట్ ఇవ్వబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 'ది రాజా సాబ్' చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుండగా, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా ప్రభాస్ కెరీర్ లో మరో మైలురాయిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తమవుతోంది. మొత్తానికి 'ది రాజా సాబ్' చిత్రం ప్రభాస్ కి ప్యాన్ ఇండియా ఇమేజ్ ని మరింత బలపరచడంతో పాటు, దర్శకుడు మారుతి కి కూడా ఇది తన కెరీర్ లోని ప్రత్యేకమైన సినిమా అవుతుందని ఈ కామెంట్స్ ద్వారా స్పష్టమవుతోంది. అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సాంగ్ అప్డేట్ గురించి త్వరలోనే ఒక క్లారిటీ రానుంది.



# మీరు చూపిన ప్రేమకు థ్యాంక్స్ : మహేశ్ బాబు

శుక్రవారం సూపర్ స్టార్ మహేశ్ బాబు పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్ డే విషెస్ వెల్లువెత్తాయి. సినీ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలా బర్త్ డే సందర్భంగా తనపై చూపిన ప్రేమకు తాజాగా ప్రిన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "మీరు చూపిన ప్రేమ, పంపిన సందేశాలు, ఆశీస్సులకు నేను ఎంతో పొంగిపోయాను. నా బర్త్ డేను మీరంతా ప్రత్యేకంగా, చిరస్మరణీయంగా మార్చారు. ఎల్లప్పుడూ మీరు నాకు ఇచ్చే మద్దతు, చూపే ప్రేమకు కృతజ్ఞతలు. లవ్ యూ ఆల్" అంటూ ప్రిన్స్ ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన అభిమానులు ఈ ట్వీట్‌ను తెగ షేర్ చేస్తున్నారు. ఇక మహేశ్ బాబు సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితో మూవీకి రెడీ అవుతున్నారు. త్వరలోనే ఈ చిత్రం పట్టాలెక్కనుందని సమాచారం. ఈ చిత్రం యాక్షన్ అడ్వెంచర్‌గా ఉంటుందని కథా రచయిత విజయేంద్రప్రసాద్ ఇప్పటికే వెల్లడించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా భాగం కానున్నారు.